క్లుప్తంగా

కార్మికులకు డ్రెస్‌కోడ్



గూడూరు : మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులకు గురువారం జీపీ నిధులతో కొత్తగా కుట్టించిన రెయిన్ కోట్‌లు, డ్రెస్ కోడ్‌లను పంచాయతీ కార్యదర్శి భీమా నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ మాట్లాడుతూ వీధులన్నీ శుభ్రం చేసే కార్మికులు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్ : ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఆటో కార్మికులకు నిధులు కేటాయించడంతో పాటు ప్రత్యేక ఆటో కార్మిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సైదులు, జానీ, శ్రీను, నిరంజన్, అశోక్, వీరస్వామి, రమేష్, ప్రశాంత్, లోకేష్, శేఖర్, నరేష్, రాందాస్, వీ రన్న, రాజు , నరేందర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వీల్‌చైర్ల పంపిణీ



కురవి : ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ (ఐసీఎం) ఆధ్వర్యంలో గురువారం మొగిలిచర్లలో పాస్టర్ తేళ్ల ఏలియా నేతృత్వంలో కావనెంట్ చర్చి ప్రాంగణంలో దివ్యాంగులకు ఐసీఎం జిల్లా లీడర్ సేవ్యా నాయక్ వీల్‌చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న 52 మంది దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేశామని తెలిపారు.

మూగయువకుడి అదృశ్యం



నెల్లికుదురు : మూగ యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని నర్సింహులగూడెం గ్రామ పరిధిలోని క్రషర్ మిల్లులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాలు.. బీహార్‌కు చెందిన లక్ష్మణ్ కుమార్ క్రషర్ మిల్లులో కూలీ పని చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. లక్ష్మణ్ కుమార్ పుట్టుకతోనే మూగ, చెవుడు వైకల్యంతో ఉన్నాడన్నారు. రెండ్రోజుల పాటు చుట్టూ పక్కల ఎక్కడ వెతికినా ఆచూకీ లేదన్నారు. లక్ష్మణ్ బంధువు శివశంకర్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు గురువారం సాయంత్రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. 87126 56985, 87126 56986 నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ



నెహ్రూసెంటర్ : ఈ నెల 7, 8, 9 తేదీల్లో ఢిల్లీలో జరిగే సామాజిక చైతన్య దీక్షలను జయప్రదం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో చలో ఢిల్లీ కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఢిల్లీలో జరిగే చైతన్య దీక్షలకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో భాస్కర్, కుమార్, జయపాల్, రమేష్, మహేష్, వెంకటాద్రి, యాకయ్య, శ్రీనివాస్, అశోక్, ప్రశాంత్, నిఖిల్ పాల్గొన్నారు.

తిలక్ రోడ్డుగా నామకరణం చేయాలి

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జికి బాలగంగాధర్ తిలక్ రోడ్డుగా నామకరణం చేయాలని నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు కోరారు. జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో గల ఫ్లైఓవర్ వద్ద బాలగంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం నివాళులర్పించారు.

కాలనీల్లో రోడ్లు వేయాలి

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ పట్టణంలోని గుండ్లకుంట కాలనీ, నందినగర్, దాసరి బజార్ కాలనీలు వర్షానికి బురదమయంగా మారాయని కాలనీలకు రోడ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సీపీఎం నాయకులు చీపిరి యాకయ్య డిమాండ్ చేశారు. గుండ్లకుంట కాలనీలోని బురదరోడ్డు వద్ద గురువారం నిరసన తెలిపారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కాలనీల్లో రోడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. పూల సురేష్, గాడిపల్లి శ్యామ్, రవి, వెంకటాద్రి, దేవేందర్, శేఖర్, వీరభద్రం, శ్రీనివాస్, రాంబాబు, సతీష్, కోటేష్ పాల్గొన్నారు.

బయ్యారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



మహబూబాబాద్ రూరల్ : నడివాడలో..



గూడూరు: జగన్నాయకులగూడెంలో..



తల్లిపాలు శ్రేయస్కరం

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని మరిపెడ సీడీపీఓ శిరీష అన్నారు. జిల్లావ్యాప్తంగా గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంగన్ వాడీ కేంద్రాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. ప్రతి తల్లి పుట్టే బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని దీంతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



డోర్నకల్: కంసాలితండాలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు



పెద్దవంగర: మాట్లాడుతున్న ఏసీడీపీఓ ఇందిర



కురవి: సీరోలు మండలం తాళ్లసంకీసలో..



మరిపెడ రూరల్: వీరారం అంగన్‌వాడీ కేంద్రంలో..

అభ్యసన ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.పూల్‌చంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ. నాస్–2024లో ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, గణితం, పరిసరాల విజ్ఞానంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల అభ్యసన ఫలితాలు తెలుసుకోవాలన్నారు. ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్, ఎంఎన్‌ఓ వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ పూల్‌చంద్

ఎస్పీని కలిసిన జర్నలిస్టులు

మహబూబాబాద్ రూరల్ : జిల్లాకు చెందిన జర్నలిస్టులు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులపై తప్పుడు ఫిర్యాదులు, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న పలు సందర్భాలను చర్చించారు. తప్పు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లైతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

ఆకస్మిక తనిఖీ

కేసముద్రం : మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ ఏడీఏ లక్ష్మీ నారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రిజిస్టర్లను, ఈ–పాస్ మిషన్ బ్యాలెన్స్, గోదాం బ్యాలెన్స్‌ను ఆయన పరిశీలించారు. అలాగే మండలంలోని ఇంటికన్నెలో పంట నమోదు పునఃపరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న డాక్టర్ డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ కళాకారులను గుర్తించి వారి వేతనాలు పెంచడం హర్షించదగ్గ విషయమని పూర్వ జేఏసీ జిల్లా అధ్యక్షుడు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకమన్నారు. వారి వేతనాలు 30 శాతం పెంచడంతో కళాకారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కళాకారులు రాంనర్సయ్య, సత్యనారాయణ, ఐలేష్, రవీందర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు గిద్దె రాంనర్సయ్య మాట్లాడారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

కురవి : ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ అన్నారు. మండలంలోని తట్టుపల్లి యూపీఎస్‌లో పని చేస్తున్న బాణాల గోవర్ధన్ పదవీ విరమణ సన్మాన సభ గురువారం నిర్వహించారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ నాయకులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు. సతీష్‌రెడ్డి, వాంకుడోత్ బాలాజీ, బానోత్ శంకర్‌నాయక్, నిరంజన్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి, వెంకటేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఏఎన్‌ఎంలు

డోర్నకల్ : హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన ఆందోళన నేపథ్యంలో డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను గురువారం డోర్నకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎం.సువర్ణ, మరియమ్మ, సుప్రియ, ముంతాజ్, పద్మాబాయి, రమాదేవి తదితరులను అదుపులోకి తీసుకుని విడిచిపెట్టారు.

అర్చక పురోహిత సంఘం ఎన్నిక

కేసముద్రం : మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరేందుల ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి గద్దోజు యశ్వంత్‌చార్యులు, కోశాధికారి వరగంటి రాఘవేంద్రాచారి, ఉపాధ్యక్షుడు బొమ్మనపల్లి రఘునాథాచార్యులు ఎన్నికయ్యారు.

టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడిగా యాదగిరి

గంగారం : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడిగా బూర్క యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పరామర్శ

డోర్నకల్ /దంతాలపల్లి : మానుకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ తల్లి నాగమ్మ, దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన నాయిని విజయలక్ష్మి ఇటీవల మృతిచెందారు.కాగా బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బాధిత కుటుంబాలను గురువారం పరామర్శించారు.

హాజరు శాతం పెంచేందుకు కృషి

డోర్నకల్ : పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు మన్నెగూడెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం విత్తనాల సుధాకర్ తెలిపారు. సీరోలు మండలం మన్నెగూడెం పాఠశాలలో గురువారం జూలైలో వంద శాతం హాజరు నమోదు చేసుకున్న విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ విజయపాల్ రెడ్డితో కలిసి హెచ్‌ఎం బహుమతి అందించారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

పెద్దవంగర : అసెంబ్లీలో బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్‌ఎస్ మహిళా కార్యవర్గం ఆధ్వర్యంలో రాస్తారోకో అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

వినతిపత్రాల అందజేత

గార్ల : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఇదే విధంగా అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్‌కు వినతి

నర్సింహులపేట : అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు గురువారం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. కొందరికి రుణమాఫీ రాలేదని, తక్షణమే వారికి వర్తించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

తొర్రూరు : అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేల పట్ల అవమానకరంగా మాట్లాడి అవమానించారని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసనలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు కుర్ర శ్రీనివాస్, కాలునాయక్, శ్రీనివాసరావు, అంకూస్, మాద్గుల పూలమ్మ, మణిరాజ్, రాయిశెట్టి వెంకన్న, ఆశయ్య, స్వామి, వెంకన్న, భిక్షపతి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని సీత్లా తండా గ్రామానికి చెందిన బానోత్ వీరన్న సెల్ ఫోన్ పోగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆచూకీ కనుగొని అతడి భార్య కవితకు అప్పగించామని రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి గురువారం తెలిపారు.

వన మహోత్సవం

కేసముద్రం: ఇనుగుర్తి కేంద్రంలో గూడూరు డివిజన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా గురువారం ఈత చెట్లు నాటారు.

భాషా పండితుల హర్షం

గార్ల : భాషా పండితులకు పదోన్నతి కల్పించడం పట్ల గురువారం ముల్కనూరులో భాషా పండితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల భాషా పండితుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.

జీపీ అభివృద్ధికి ఆర్థికసాయం

మరిపెడ రూరల్ : మండలంలోని తాళ్లఊకల్ పంచాయతీ అభివృద్ధికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని చిత్తలూరి మల్లయ్య అందజేశారు. ఈ మేరకు గురువారం జీపీ సందర్శనకు వచ్చిన ఎంపీడీఓకు నగదు అందజేసి గ్రామస్తుల మన్ననలు పొందాడు.

గుంతల పూడ్చివేత

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని మూడుకోట్ల సెంటర్, ఎఫ్‌ఆర్‌ఓ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, జగన్ కాలనీ, బస్టాండ్ ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలను గురువారం టౌన్ సీఐ దేవేందర్, సిబ్బంది పూడ్చి వేయించారు.

బీజేపీ నాయకుల ధర్నా

గార్ల : విద్యుత్ కోతలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గార్ల సబ్‌స్టేషన్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం సిరినాయక్ అన్నారు. జూలై 29, 30 తేదీల్లో తమిళనాడులో నిర్వహించిన జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు తెలంగాణ నుంచి మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి ద్వితీయ స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థుల అభినంద సభ నిర్వహించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్‌కు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాస్థాయి అథ్లెటిక్‌లో ప్రతిభ చూసిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అన్నారు. ఈమేరకు గురువారం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కరాటేలో గోల్డ్ మెడల్స్

మహబూబాబాద్ అర్బన్ : నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను సాధించారని కరస్పాండెంట్ పేర్ల రమణ, డైరెక్టర్ జాస్తీ ఉమాదేవి గురువారం తెలిపారు.

నోట్ బుక్స్ పంపిణీ

తొర్రూరు : ప్రభుత్వ పాఠశాలల బాగుకు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఎస్సై కూచిపూడి జగదీశ్ అన్నారు. సామాజిక సేవకుడు నడిగడ్డ యాదగిరి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని శివయాద్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

బయ్యారం : అమరులను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాసం కృష్ణమూర్తి వర్ధంతిలో ఆయన మాట్లాడారు.

ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయం



మరిపెడ: మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తొర్రూరులో..

గార్ల : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మురళి తారకరామారావు, వెంకన్న, శ్రీను, బాబు, రామకృష్ణ, దేవేందర్, కోటయ్య పాల్గొన్నారు.

మరిపెడ : మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి నాయకులు గురువారం పాలాభిషేకం చేశారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

బయ్యారం : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇవ్వడవతో ఎమ్మార్పీఎస్ శ్రేణులు బయ్యారంలో హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజశేఖర్, గణేష్, రాజేష్, ప్రశాంత్, అలెగ్జాండర్, నరేష్, సుధాకాంత్, వీరబాబు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు చరిత్రాత్మకం

తొర్రూరు : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మక నిర్ణయమని బీజేపీ ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య అన్నారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మోదీ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీజేపీ నాయకులు పల్లె కుమార్, పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, భరత్, నవీన్, రాజు, విజయ్‌కుమార్, సందీప్‌లు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

కురవి : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత దైద భద్రయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కిన్నెర మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో సుప్రీంకోర్టు తీర్పుపై సంబురాలు చేసుకుని సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, నాయకులు బొల్లం ఉప్పలయ్య, వెంపటి ఉదయ్, బ్రహ్మం, మిర్యాల సురేష్, కిన్నెర చంద్రమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబురాలు

గూడూరు : మండల కేంద్రంలో గురువారం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పాషం సాంబయ్యమాదిగ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల నాయకులు హెచ్ శివ, ఎల్లయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పును హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు చేసుకున్నారు. తుళ్ల వెంకన్న, బిర్రు యాకయ్య, గుండెపాక ఉప్పలయ్య, మాజీ వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తుల్లా ప్రణయ్, బాలాజీ పాల్గొన్నారు.

కేసముద్రం : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి ఆ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



కేసముద్రం: మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి

● మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్/మహబూబాబాద్ రూరల్ : మానుకోట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధుల విడుదల చేసేందుకు అసెంబ్లీలో ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రస్తావించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మానుకోట సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలన్నారు.

సీడీఎంఏ డైరెక్టర్‌కు వినతి

మానుకోట పట్టణ సమస్యలపై మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి అసెంబ్లీ ఆవరణలో సీడీఎంఏ డైరెక్టర్ గౌతమ్‌కు వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

'ఆరు గ్యారంటీ'లు అమలు చేయాలి



బయ్యారం: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజాపంథా నాయకులు



నెల్లికుదురులో..

బయ్యారం : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి జగ్గన్న మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

హామీలను అమలు చేయాలి

పెద్దవంగర : హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పెద్దవంగర మండల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మహేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత నవీన్, గద్దల వెంకన్న, ఈదురు బిక్షం, మణికల, రమేష్, మధు, సురేష్, పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వాలి

గంగారం : మండలంలోని అర్హులైన అందరికి నూతన రేషన్ కార్డు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు కుర్సం రంగన్న, జోగా రామయ్య అన్నారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఈ నెల 8న జిల్లా కలెక్టరేట్‌లను ముట్టడిస్తామని, 21న చలో హైదరాబాద్‌ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

నెల్లికుదురు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బూరుగుల మోష, ధనుంజయ, మోతీలాల్, రఘుపతి పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థులు, ఆయా..

● పాఠశాలకు ఆలస్యంగా హాజరైన టీచర్

మహబూబాబాద్ అర్బన్ : మానుకోట పట్టణంలోని నందమూరి కాలనీ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు బోధన చేస్తున్నారు. గతంలో హెచ్‌ఎం, ఇద్దరు టీచర్లు, విద్యార్థులతో పాఠశాల కళకళలాడింది. హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే ఉన్నారు. ఆమె వరంగల్ నుంచి రాకపోకలు సాగిస్తోంది. గతంలో ఉపాధ్యాయులు సొంతంగా జీతం ఇస్తూ ఆయాను నియమించుకున్నారు. కాగా రికార్డుల ప్రకారం 18 మంది విద్యార్థులు ఉండగా.. ఇద్దరు, ముగ్గురు మాత్రమే బడికి వస్తున్నారు. గురువారం పాఠశాల సమయానికి ఇద్దరు విద్యార్థులతో పాటు ఆయా మాత్రమే పాఠశాలకు హాజరయ్యారు. సదరు ఉపాధ్యాయురాలు ఉదయం 10గంటల తర్వాత వచ్చారు. అప్పటి వరకు విద్యార్థులకు ఆయా పాఠాలు చెబుతూ కనిపించింది.

